27న మున్నూరుకాపు వివాహ పరిచయ వేదిక

కాచిగూడ: తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ ఆధ్వర్యంలో జూలై 27న మున్నూరు కాపు వివాహ పరిచయ వేదిక జరుగుతుందని మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్ రావు తెలిపారు. వివాహ పరిచయ వేదిక వివరాలతో కూడిన బ్రోచర్‌ను గురువారం కాచిగూడలోని మహాసభ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం కాచిగూడలోని మున్నూరుకాపు భవన్‌లో ఆదివారం ఉదయం 10గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాసభ ఉపాధ్యక్షుడు కొండూరు వినోద్ కుమార్, వివాహ పరిచయ వేదిక చైర్మన్ గోపాల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిరన్స్‌కు రెండు గోల్డ్‌మెడల్స్

కాచిగూడ: హైదరాబాద్‌లో జరిగిన సౌత్ ఇండియా నేషనల్ చాంపియన్‌షిప్ కరాటే పోటీల్లో మహిరన్స్ రెండు బంగారు పతకాలు గెలుపొందాడు. సెయింట్ జార్జ్ స్కూల్‌లో యూకేజీ చదువుతున్న మాస్టర్ మహిరన్స్ చదువుతో పాటు కరాటేలో అద్భుత ప్రతిభను చాటుతున్నాడు. కోచ్ ఇంద్ర సుభి ఇచ్చిన శిక్షణతోనే ఇంతటి ఘన విజయాన్ని మహిరన్స్ సాధించారని అతడి తల్లిదండ్రులు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారి మహిరన్స్‌కు పలువురు అభినందనలు తెలియజేశారు.

పీవైఎల్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ 27న



పోస్టర్ ఆవిష్కరిస్తున్న పీవైఎల్ నాయకులు

ముషీరాబాద్: ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ఈనెల 27వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రదీప్ తెలిపారు. పోస్టర్‌ను గురువారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.రవికుమార్, రామకృష్ణ, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు బీఎస్ కృష్ణ, కొల్లూరు భీమేష్, ప్రకాష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌నగర్‌లో సినారె విగ్రహం ఏర్పాటు చేయాలి



జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న గోపాల్, ప్రొ. నాగరాజు

చిక్కడపల్లి: ప్రముఖ కవి జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి విగ్రహాన్ని అశోక్‌నగర్ సర్కిల్‌లో ఏర్పాటు చేయాలని బీజేపీ నేత టి.గోపాల్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం ప్రొ. నాగరాజుతో ఆయన జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్‌ను కలసి వినతిపత్రాన్ని అందజేశారు. తెలుగు సాహిత్యం, తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి సినారె ఎనలేని సేవలందించారని అన్నారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ దీనికి స్పందించారని గోపాల్ చెప్పారు.

పిల్లలకు డీపీటీ, పోలియో బూస్టర్ మోతాదులు ఇవ్వాలి

పిల్లల వైద్య నిపుణుడు వరప్రసాద్



చిక్కడపల్లి: ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ఇటీవల కాలంలో పిల్లలు 4, 6 సంవత్సరాల మధ్య వయస్సులో డీపీటీ, పోలియో బూస్టర్ వాడాలని సిఫార్సు చేస్తోందని ప్రముఖ పిల్లల వైద్యనిపుణుడు డా. సీహెచ్‌ఎస్‌ఆర్ వరప్రసాద్ అన్నారు. చిక్కడపల్లిలో గురువారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ... ఇన్ఫెక్షన్లు త్వరగా వ్యాప్తి చెందే కొత్త వాతావరణంలో ఈ షెడ్యూల్ వారిని రక్షించడంలో సహాయపడుతుందని అన్నారు. టీకాలు వేయడం అనేది కేవలం ఒకసారి చేసే పని కాదని ఆరోగ్యంగా ఉండటానికి మనం దానిని అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలకు వెళ్లడం ప్రారంభించే ముందు మీ బిడ్డ పూర్తిగా రక్షించబడ్డారని నిర్ధారించుకోవాలని కోరారు. వారిని సురక్షితంగా ఉంచడానికి, అందరికి ఆరోగ్యకరమైన భవిష్యత్‌ను నిర్మించడానికి ఇది ఉత్తమ మార్గాలలో ఒకటని తెలిపారు.

అర్హులందరికీ రేషన్‌కార్డులు జారీ చేయాలి

అబిడ్స్: అర్హులందరికీ రేషన్‌కార్డులు మంజూరు చేయాలని గోషామహల్ కార్పొరేటర్ లాల్‌సింగ్ డిమాండ్ చేశారు. పలు బస్తీలు, మురికివాడల్లో రేషన్‌కార్డులు లేక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ మేరకు గురువారం 4వ సర్కిల్ ఏఎస్‌ఓ పుష్పలతకు వినతిపత్రం అందజేశారు. అనంతరం లాల్‌సింగ్ మాట్లాడుతూ..అధికారులు అన్ని ప్రాంతాల్లో పర్యటించి రేషన్‌కార్డుల ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలన్నారు.

సురక్షిత ప్రయాణమే మా లక్ష్యం

- రాత్రింబవళ్లు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు
- మత్తు వదిలిస్తున్న ట్రాఫిక్ పోలీసులు
- గాంధీనగర్ ట్రాఫిక్ పోలీసుస్టేషన్ పరిధిలో తనిఖీలు ముమ్మరం

కవాడిగూడ: మద్యం సేవించి వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న మందుబాబులను కట్టడి చేసేందుకు గాంధీనగర్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. మందు తాగి వాహనాలు నడిపే వారిని గుర్తించేందుకు ట్రాఫిక్ పోలీసులు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా గాంధీనగర్ ట్రాఫిక్ పోలీసులు హోటల్ మారియేట్ చౌరస్తా, ఇందిరాపార్క్ చౌరస్తా, గాంధీ నగర్ వై జంక్షన్, సీజీఓ టవర్స్, కవాడిగూడ ప్రధాన రోడ్డు మార్గాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఉదయం, పగలు, సాయంత్రం, రాత్రి అనే తేడా లేకుండా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నారు. మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన వారికి జరిమానాతో పాటు కేసులు నమోదు చేస్తున్నారు. అదే విధంగా వారిని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు గాంధీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి తెలిపారు.

జైలు శిక్ష తప్పదు...

మద్యం తాగి వాహనం నడుపుతూ... మొదటి సారి పట్టుబడితే పోలీసులు జరిమానా విధిస్తున్నారు. రెండు లేదా అంతకు మించి దొరికితే మాత్రం జైలు శిక్ష తప్పదని పోలీసులు చెబుతున్నారు. గత నెల రోజుల్లో అనేక మంది కటకటాల్లోకి వెళ్లిన వారు ఉన్నారు. మద్యం తాగిన వారు తాము సొంతగా వాహనం నడపకుండా ఇతరులతో నడిపించాలని సూచిస్తున్నారు. లేదంటే ఆటో, క్యాబ్‌లలో ఇళ్లకు వెళ్లాలని కోరుతున్నారు.



రాణిగంజ్‌లో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న గాంధీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి

83 మంది పట్టుబడ్డారు..



రోడ్డుపై ప్రయాణించే వారు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడమే మా లక్ష్యం. మందుబాబుల వల్ల అమాయకులు ప్రమాదాల బారిన పడొద్దనేదే ధ్యేయం. అందుకే రాత్రి, పగలు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నాం. ఉన్నతాధికారుల ఆదేశాల తర్వాత చేపట్టిన తనిఖీల్లో 83మంది పట్టుబడ్డారు. వారిపై కేసులు నమోదు చేశాం.

– పి.వెంకటలక్ష్మి, గాంధీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

అశోక్‌నగర్‌లో ఇద్దరిపై డీడీ కేసులు

చిక్కడపల్లి: మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వాహనాదారుడు, స్కూల్ ఆటో డ్రైవర్‌పై చిక్కడపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వీరేశం కేసులు నమోదు చేశారు. అశోక్‌నగర్ చౌరస్తాలో గురువారం సాయంత్రం ట్రాఫిక్ పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ (డీడీ) నిర్వహించారు. ఇక నుంచి ఎక్కడపడితే అక్కడ, ఏ సమయంలోనైన డ్రంకన్ డ్రైవ్ నిర్వహిస్తామని సీఐ వీరేశం స్పష్టం చేశారు. వారిపై కేసులు నమోదు చేసి కౌన్సిలింగ్ ఇచ్చి కోర్టులో ప్రవేశపెడుతామని చెప్పారు. ఈ తనిఖీల్లో చిక్కడపల్లి ట్రాఫిక్ ఎస్సై శివకుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



అశోక్‌నగర్ చౌరస్తాలో తనిఖీల్లో పట్టుబడ్డ స్కూల్ ఆటో డ్రైవర్

నిజాయితీగా ఆదాయపు పన్ను చెల్లించాలి



మాట్లాడుతున్న ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ కమిషనర్ అల్లూరి వెంకట్రావు

ముషీరాబాద్: దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు బాధ్యతతో పన్ను చెల్లించాలని ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ కమిషనర్ అల్లూరి వెంకట్రావు అన్నారు. గురువారం ఆదాయపు పన్ను దినోత్సవాన్ని పురస్కరించుకొని ముషీరాబాద్ బాపూజీనగర్‌లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఆదాయపు పన్ను దినోత్సవాన్ని పురస్కపరించుకుని విద్యార్థులకు ఆదాయ పన్నుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 1860లో దేశంలో మొట్టమొదటి సారి ఆదాయ పన్ను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఆదాయ పన్ను అనేది ఆదాయ సేకరణకు మాత్రమే కాదని దేశంలో మౌలిక సదుపాయాలు, విద్యా, ఆరోగ్య సంరక్షణ, దేశ రక్షణ, సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎస్.సత్యనారాయణరావు, ఎం.నర్సింహాచారి, పాఠశాల కరస్పాండెంట్ డా. అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబీకులకు నష్టపరిహారం ఇవ్వాలి



మంత్రి జి.వివేక్‌కు వినతిపత్రం సమర్పించి మాట్లాడుతున్న బీఎంఎస్ నేతలు

చిక్కడపల్లి: సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబసభ్యులకు నష్టపరిహారం వెంటనే అందేలా ప్రభుత్వం చొరవ చూపాలని బీఎంఎస్ ఆలిండియా వర్కింగ్ కమిటీ సభ్యుడు కేవీ రాధాకృష్ణ కోరారు. ఈ మేరకు గురువారం కార్మికశాఖ మంత్రి జి.వివేక్‌వెంకటస్వామిని కలసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందించడంలో కాలయాపన జరుగుతోందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో వలస కార్మికులకు నష్టపరిహారం అందజేసే విషయంలో చట్టపరమైన విధానాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తో ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నాని నష్టపరిహారం త్వరగా అందేలా చూస్తానని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ నేతలు రంగారావు, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

వందశాతం ప్లేస్‌మెంటే లక్ష్యంగా టీ-గేట్ పనిచేస్తుంది

జిల్లా అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి

చిక్కడపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ముందుచూపుతో తెలంగాణ గేట్ వే ఫర్ అడాప్టింగ్ అండ్ ట్రెనింగ్ ఎంప్లాయిమెంట్ (టీ–గేట్) ఏర్పాటు చేసి పరిశ్రమల భాగస్వాములతో ఐటీఐ గ్రాడ్యుయేట్లకు ఉపాధిని పెంచడానికి నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ జి.ముకుందరెడ్డి అన్నారు. గురువారం గేట్ వే జిల్లా సమావేశం ముకుందరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ జి.సునీత, కార్మిక శాఖ డీసీఎల్ జాసన్, వైస్‌చైర్మన్లు శ్రీనివాస్‌గౌడ్, వైదేహి, ప్రభావతి, ఐటీఐ ప్రిన్సిపల్స్ శ్రీనివాసరావు, శైలజ, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముకుందరెడ్డి మాట్లాడుతూ.. టీ–గేట్ కమిటీల ద్వారా నాణ్యమైన సాంకేతిక విద్యను ఐటీఐ, ఏటీసీ విద్యార్థులకు అందిస్తామన్నారు. వారిలో నైపుణ్యాలు పెంచి ఉపాధి కల్పించడానికి కమిటీ సహకరిస్తుందని పేర్కొన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాల ద్వారా కొత్త కోర్సులు ప్రారంభానికి కమిటీ పని చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కార్మికశాఖ మంత్రి జి.వివేక్, కార్మికశాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్ ఆధ్వర్యంలో ఈ కమిటీలు నూతనోత్సాహంతో పని చేస్తున్నాయని అన్నారు. ఐటీఐలలో వందశాతం ప్లేస్‌మెంట్ లక్ష్యంతో కమిటీలు పని చేస్తాయని హైదరాబాద్ జిల్లాలో మొత్తం 8 ఐటిఐలు ఉన్నాయని, ఇందుకు ఐదు టీ గేట్ కమిలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో కార్మిక శాఖ డీసీఎల్, ఫ్యాక్టరీస్ డిప్యూటీ ఛీఫ్‌లతో కమిటీ ఏర్పాటు చేశఆమని చేశామని అన్నారు.




గేట్‌వే జిల్లా సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి, అధికారులు

ఎల్ఐసీ ఉద్యోగులకు జోనల్ స్థాయి క్రీడా పోటీలు

ఎల్ఐసీ సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ మేనేజర్ మధుసూదన్ • 28, 29 తేదీల్లో పోటీలు

కవాడిగూడ: ఎల్ఐసీ ఆఫ్ ఇండియా సౌత్ సెంట్రల్ జోనల్ స్థాయిలో ఈనెల 28, 29వ తేదీల్లో సికింద్రాబాద్‌లోని ఆరరి గ్రౌండ్‌లో వాలీబాల్‌తో పాటు అథ్లెటిక్స్ విభాగాలలో జోనల్ స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని సికింద్రాబాద్ సీనియర్ మేనేజర్ జి.మధుసూదన్ తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో విజేతలైన వారు జాతీయస్థాయిలో క్రీడల్లో పాల్గొనేందుకు అవకాశం ఉంటుందన్నారు. గురువారం దోమలగూడలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్ఐసీ ఉద్యోగులు విధి నిర్వహణతో పాటు శారీరక మానసిక ప్రశాంతత పెంపొందించేందుకు పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈపోటీల్లో సౌత్ సెంట్రల్ జోన్ పరిధిలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన దాదాపు 85 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులకు ప్రాక్టీస్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నామని ఆయన తెలిపారు.



ఆర్.కృష్ణయ్యను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించాలి

కాచిగూడ: బీసీ ఉద్యమ నేత, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ఎన్‌డీఏ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బీసీల హక్కుల సాధనకు 50 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న యోధుడు ఆర్.కృష్ణయ్య అని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్.కృష్ణయ్యను పార్టీలకు అతీతంగా ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుంటే బీసీలకు సముచిత స్థానం కల్పించడంతో పాటు తెలంగాణకు తగిన గుర్తింపు వస్తుందన్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్ నుంచి ఉపరాష్ట్రపతిగా వెంకయ్య నాయుడు ఎన్నికయ్యారని, ఈసారి తెలంగాణకు ఆ అవకావం ఇవ్వాలని ఆయన కోరారు.

అన్నదానం



చిక్కడపల్లి: ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టి ఆదరిస్తే మానవ జన్మకు సార్థకత లభిస్తుందని చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చేపూరి లక్ష్మణ్‌గుప్తా అన్నారు. గురువారం చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం అన్నదాతలు ప్రొద్దుటూరు నరసింహారావు, తమ్మన వేణుగోపాల్‌రావుల సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం ఆయన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి పల్లెర్ల రమేష్, కోశాధికారి తొడుపునూరి రవీందర్, పూర్వ అధ్యక్షుడు సింగారపు రమేష్, ఆర్.బాలచందర్, శ్రీనాథ్, కేవీపీ ప్రసాద్‌రావు, ఆంజనేయులు, శ్రీరామ్ నగేశ్, గంప భిక్షపతి, సింగారపు శంకర్, సురేంద్‌రగుప్తా, చేపూరి బాలకృష్ణ పాల్గొన్నారు.

క్రియేటర్లు కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలి

గన్‌ఫౌండ్రీ: క్రియేటర్లు కొత్త ఆలోచనలతో ముందుకుసాగాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఏబీజీ డెవలప్‌మెంట్ సహకారంతో కళారాజ్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఆధ్వర్యంలో సామాజిక, సినీ రంగాల్లో విశిష్ట సేవలందించిన పలువురికి టీఎస్‌ఎఫ్ఏ–2025 అవార్డులను గురువారం కళా ప్రాంగణంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డిజిటల్ యుగంలో సృజనాత్మకతను వెలికి తీయాలని సూచించారు.

గ్రాట్యుటీ మంజూరు పత్రాల పంపిణీ

సుల్తాన్‌బజార్: అర్చక వెల్ఫేర్ ట్రస్ట్ నుంచి రిటైర్డ్ అయిన అర్చకులకు గ్రాట్యుటీ మొట్టమొదటి సారిగా అందించడం గొప్ప విషయమని దేవాదాయ, ధర్మా దాయ శాఖ కమిషనర్ వెంకట్‌రావు అన్నారు. గురువారం బొగ్గులకుంటలోని దేవాదాయ ధర్మాదాయ కమిషనరేట్‌లో కమిషనర్ వెంకట్‌రావు చేతుల మీదుగా పదవీ విరమణ పొందిన అర్చకుడు వలివేటి వీరభద్ర శర్మకు రూ.8 లక్షల పత్రాన్ని అందజే శారు. అలాగే రామలింగేశ్వర స్వామి ఆలయ స్వీపర్ పాపమ్మకు రూ.8 లక్షల గ్రాట్యుటీ, బాలకృష్ణకు రూ. 3 లక్షల ఆరోగ్య బీమా, రఘుపతికి వైద్య సహాయం కింద రూ.15 వేలు, రిటైర్డ్ అయిన వారికి మంజూరు పత్రాలు అందజేశారు. తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ ఉపేంద్ర శర్మ, వెల్ఫేర్ బోర్డు సభ్యులు కృష్ణమాచార్యు మాట్లాడుతూ..అర్చక వెల్ఫేర్ ట్రస్ట్ అర్చక, ఉద్యోగుల సంక్షేమం కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు

నల్లకుంట: నల్లకుంటలలోని ఓక్యులస్ నేత్ర వైద్యశాల, సాయిబాబా సంస్థాన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కంటి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బాగ్అంబర్‌పేటలోని షిరిడీ సాయిబాబా మందిరం మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పరిశీలించారు. నేత్ర పరీక్షల కోసం వచ్చిన వారితో ఎమ్మెల్యే మాట్లాడి వారి యోగాక్షేమాలు తెలుసుకున్నారు. కంటి సమస్యలు ఉంటే నిర్లక్ష్యం చేయొద్దని వారికి సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సాయిబాబా సంస్థాన్ ప్రతినిధులను అభినందించారు. సుమారు 100 మంది నేత్ర పరీక్షలు చేయించుకున్నారు. పాలకమండలి సభ్యులతో మాట్లాడి అక్కడ చేపడుతున్న నిత్యాన్నదానం, ఇతర సేవా కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే బాగ్అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మ వెంకట్‌రెడ్డి శిబిరాన్ని సందర్శించారు. ఈ శిబిరంలో బీఆర్‌ఎస్ నాయకులు సీహెచ్.చంద్రమోహన్, మిర్యాల రవీందర్, ఐ ఆస్పత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శిబిరంలో కంటి పరీక్షల తీరును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

బీసీ బిల్లును పార్లమెంట్‌లో అమలు చేయాలి

బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అంసోల్ లక్ష్మణ్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: తెలంగాణ ప్రభుత్వం 42 శాతం బీసీ బిల్లును అసెంబ్లీలో పాస్ చేసి కేంద్రానికి పంపించిందని.. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆ బిల్లును ఆమోదించి అమలు చేయాలని బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అంసోల్ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురువారం బాగ్‌లింగంపల్లిలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు అన్యాయం చేస్తూనే ఉన్నాయని అన్నారు. ఏ ఉద్యమాలు చేయకుండానే అగ్రవర్ణాలకు రిజర్వేషన్ తీసుకొచ్చిన కేంద్రం బీసీల విషయంలో పక్షపాత వైఖరి వహిస్తోందని విమర్శించారు. ఈడబ్ల్యూఎస్ ఆమోదానికి రాజ్యాంగంలో ఏది అడ్డురాలేదని అన్నారు. దీనిపై బీసీగా ఉన్న ప్రధానమంత్రి స్పందించకపోవడం సరికాదన్నారు. ఈడబ్ల్యూఎస్ వల్ల బీసీలకు అన్ని రంగాలలో అన్యాయం జరుగుతోందన్నారు. ముఖ్యంగా ట్రిపుల్-ఐటీ సీట్లలో మెరుగైన మార్కులు సాధించిన బీసీ విద్యార్థుల కంటే తక్కువ మార్కులు వచ్చిన ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకే సీట్లు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

విమల రణదివేకు నివాళి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, కమ్యూనిస్టు ఉద్యమ నేత విమల రణదివే 26వ వర్ధంతిని గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ... తన చిన్నతనం నుంచే బ్రిటీష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి విమల రణదివే అని కొనియాడారు. కార్మికవర్గ విముక్తి కోసం ఆమె చేసిన కృషి మరువలేనిదని అన్నారు. దేశ వ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సమరశీల పోరాటాలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్షులు చుక్క రాములు, ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ, సునీత, వీరయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విమల రణదివేకు నివాళులర్పిస్తున్న నాయకులు

నాలా పనులను త్వరగా పూర్తిచేయాలి



నాలా నిర్మాణ పనులను పరిశీలిస్తున్న నాయకులు

ముషీరాబాద్: భోలక్‌పూర్ డివిజన్‌లోని శేఖర్‌రెడ్డి వీధిలో నాలా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పనులు నత్తనడకన సాగడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డివిజన్ బీఆర్‌ఎస్ నాయకులు అక్లాక్ హుస్సేన్, మునావర్ చాంద్ తదితరులు గురువారం నాలా పనులను పరిశీలించారు. 15 రోజులుగా పనులు కొనసాగడం వ్లల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

పారిశ్రామిక పాలసీలో బీసీలకు 50 శాతం కోటా కల్పించాలి

కేంద్ర మంత్రికి ఆర్. కృష్ణయ్య వినతి

కాచిగూడ: పారిశ్రామిక పాలసీలో 50 శాతం కోటా బీసీలకు ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన బీసీ ప్రతినిధి బృందంతో కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురిని కలిసి వినతి పత్రం అందజేశారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. బీసీల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతంకు పెంచాలన్నారు. జన గణనలో కులాల వారీగా లెక్కలు తీయాలని కోరారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించేలా రాజ్యాంగాన్ని సవరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బోస్ దుర్గా నరేష్, కర్రి వేణుమాధవ్, తంగెళ్లమూడి నందగోపాల్, శారద, బీద మస్తాన్‌రావు, పాక సత్యనారాయణ, పుట్ట మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

చిక్కడపల్లి: సీజనల్ వ్యాధులపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని గాంధీనగర్ కార్పొరేటర్ పావని సూచించారు. గురువారం టీఆర్టీబస్తీ దవాఖానాలోని రోగులకు మందులు సౌకర్యాలపై తదితర వివరాలను ఆమె సందర్శించి డాక్టర్లు ప్రవల్లిక, అవంతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... వర్షాకాలం వచ్చే వ్యాధులు, వివిధ వైద్య పరీక్షలు రిపోర్టులను ఎప్పటికప్పుడు అందించాలన్నారు. మందులు, ఇతర సదుపాయలు లేకపోతే తమకు ఫిర్యాదు చేస్తే వెంటనే వాటిని కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్, నర్సు కృప, ఆశావర్కర్ దుర్గ పాల్గొన్నారు.



టీఆర్టీ బస్తీ దవాఖానాను సందర్శించి మాట్లాడుతున్న కార్పొరేటర్ పావని

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య బృందం

ముషీరాబాద్: జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో నగరంలోని 20వేల మంది పారిశుద్ధ్య కార్మికులు, ఎస్ఎఫ్ఏలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా వైద్యశాఖ అధికారి డా. వెంకటి తెలిపారు. ముషీరాబాద్ వార్డు కార్యాలయంలో గురువారం ముషీరాబాద్ యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో కార్మికులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్‌తో కలిసి ఆయప ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ ఎం.నవీన్‌గౌడ్, డాక్టర్ పద్మజ, డీఎంసీ రామానుజులరెడ్డి, ఏఎంవోహెచ్ డాక్టర్ ప్రవీణ, డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి డాక్టర్ రతన్ తదితరులు పాల్గొన్నారు.